క్లుప్తంగా

మలేరియా జ్వరాలపై అప్రమత్తం



సరభపుట్టులో జ్వరబాధితులకు రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ముంచంగిపుట్టు: మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని కిలగాడ పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణ అధికారి కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ సరభపుట్టులో శనివారం వైద్య సిబ్బంది పర్యటించి, జ్వరాలతో బాధపడుతున్న గిరిజనులకు రక్త పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ సందడి ప్రసాద్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో 96.88 శాతం పింఛన్ల పంపిణీ



అప్పలరాజుపేట గ్రామంలో వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్

రాజవొమ్మంగి: మండలంలో 96.88 శాతం మేర పింఛన్ల పంపిణీ పూర్తయింది. 16 సచివాలయాల పరిధిలో 6,594 మంది పింఛను లబ్ధిదారులు ఉండగా శనివారం సాయంత్రానికి 6,388 మందికి పింఛన్లు అందజేసినట్లు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు తెలిపారు. పింఛన్ల పంపిణీ దాదాపు పూర్తవడంతో సచివాలయ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

నేడు అడ్డతీగల మండలంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

అడ్డతీగల : మండలంలోని గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పర్యటించి, ప్రచారకార్యక్రమాల్లో పాల్గొనున్నారు. వేటమామిడి, మిట్లపాలెం, నిమ్మలపాలెం, మల్లవరంమవిళ్లు, దుప్పులపాలెం, జల్లూరు, శేట్టిపల్లి, ధాన్యంపాలెం గ్రామాల్లో ప్రచారం చేయనున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు హాజరుకావాలని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు కోరారు

21 మందికి నేత్ర శస్త్రచికిత్సలు



కంటి శస్త్రచికిత్సల అనంతరం తిరిగి వచ్చిన గిరిజనులు

చింతపల్లిరూరల్: ఇటీవల పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో చింతపల్లిలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో గుర్తించిన 21 మందికి విశాఖపట్నంలో శస్త్రచికిత్సలు నిర్వహించారు. విజయవంతంగా నేత్ర శస్త్రచికిత్సలు పూర్తవడంతో వారంతా తిరిగి స్వగ్రామాలకు శనివారం చేరుకున్నారు. తమకు శస్త్ర చికిత్సలు నిర్వహించిన దృష్టి ఐకేర్ మేనేజింగ్ డైరెక్టర్ గాలి జగన్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



యువతకు వాలీబాల్ కిట్ అందజేస్తున్న ఎస్‌ఐ మనోజ్‌కుమార్

పెదబయలు: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని స్థానిక ఎస్‌ఐ పులి మనోజ్‌కుమార్ కోరారు. జామిగుడ పంచాయతీలో ఈ నెల 3 నుంచి 6 వరకు కూబింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అనంతరం పంచాయతీలోని పలు గ్రామాల్లో యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ హోరు

జిల్లాలో వైఎస్సార్‌సీపీ ప్రచారం జోరందుకుంది. మారుమూల గ్రామాల్లో సైతం పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి .. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేయాలని కోరుతున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులనుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

- పల్లెల్లో జోరుగా ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న నేతలు



తోటపుట్టులో ప్రచారంలో నిర్వహిస్తున్న మండల వైఎస్సార్‌సీపీ నేతలు



వనకొత్తూరులో జై జగన్ అంటూ నినాదాలు చేస్తున్న పార్టీ మండలనాయకులు



మఠం కొత్తురులో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న గిరిజనుల వద్ద పార్టీ శ్రేణులు



కొల్లాపుట్టు పంచాయతీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ముంచంగిపుట్టు:పార్టీలకు అతీతంగా అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు కోరారు.మండలంలోని సుజనకోట పంచాయతీ వనుగుమ్మ,గొడ్డిపుట్టు, తోటపుట్టు గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ మండల నేతలు మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై గిరిజనులకు వివరించి, మళ్లీ వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు మాట్లాడుతూ ఎంపీగా తనూజరాణి,ఎమ్మెల్యే మత్స్యలింగంలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుజనకోట సర్పంచ్ వి.రమేష్,వైఎస్సార్‌సీపీ మండల నేతలు జగన్నాథంపడాల్,పులిరాజు,అర్జున్,జోగరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమం వైఎస్ జగన్‌తోనే సాధ్యం

పెదబయలు:గిరిజన సంక్షేమం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో సాధ్యమైందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వంతాల ఆనందరావు అన్నారు. మండలంలోని కుంతుర్ల పంచాయతీ కిండలం, బొడ్డాపుట్టు, కందులగుంట, లింగేటి పంచాయతీ జె.పెదబయలు, డబ్బవీధి, కరకవీధి, లింగేటి, వనకొత్తూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అరకు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి, జగన్‌ను మళ్లీ సీఎంను చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీ నాయకులకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, రాష్ట్ర అగ్రో డైరెక్టర్ వనల్స సన్యాసి, మాజీ జెడ్పీటీసీలు జర్సింగి గంగాభవాని, కొంటా సూర్యనారాయణ, సర్పంచ్ జి.కృష్ణారావు, పార్టీ నాయకులు ధనలక్ష్మి, ప్రసాద్‌నాయుడు, రాంబాబు, కనకరాజు, రూడ లక్ష్మణరావు, కొమ్మ బాలరాజు, మత్స్యకొండబాబు, నవీన, రాజారావు, పెద్దారావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలి

హుకుంపేట: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు అన్నారు. మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మఠం, కొత్తురు, దూరువీధి, గనేరుపుట్టు, మట్టుజోరు పంచాయతీ కేంద్రాల్లో నాయకులతో కలిసి పర్యటించారు. కొత్తూరులో ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న గిరిజనుల వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. మట్టుజోరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి కిల్లో రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు,సర్పంచ్ సాంబ,ఎంపీటీసీ పరదాని భీమలింగేశ్వరావు, నాయకులు శ్రీను,లక్ష్మయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

కొల్లాపుట్టు పంచాయతీలో..

దుంబ్రిగుడ(అరకులోయ టౌన్): దుంబ్రిగుడ మండలం కొల్లాపుట్టు పంచాయతీలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిక్కుడు మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంపగుడ, మునిగుడ, నందువలస, బిట్రగండ, బలియగుడ గ్రామాల్లో ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు లలిత, ఆనంద్, సర్పంచ్ రామూర్తి, ఎంపీటీసీ జెమ్మ, నాయకులు కృష్ణరావు, సింహాచలం, హరి పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్‌సీపీయే



మాట్లాడుతున్న సర్పంచ్ పిట్టా రామారావు

వీఆర్‌పురం: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని చినమట్టపల్లి సర్పంచ్ పిట్టారామారావు అన్నారు. మండలంలోని రామవరం పంచాయతీలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటం జయరాజ్, మాడి ముత్యాలరావు, ఆసు లక్ష్మణ్ రావు, సోడి రాజబాబు, ఆసు కోటేశ్వరరావు,ఆసు పిచ్చయ్య, సరియం బుచ్చిరాజు, గృహసారథులు పులి ధర్మరాజు,సాల వీర్రాజు, పులి బైరాగి, ఆసు రామకృష్ణ, మీడియం రామకృష్ణ, కారం రాంబాబు, నాగుల సతీష్ పాల్గొన్నారు.

నకిలీ ఎస్టీ కొత్తపల్లి గీతను ఓడించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు త్రినాథ్

ముంచంగిపుట్టు: అరకు ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న నకిలీ ఎస్టీ కొత్తపల్లి గీతను ఓడించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కె.త్రినాథ్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం సీపీఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన చట్టాలను, హక్కులను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, కనిజ సంపదను ఆదానీ,అంబానీలకు ధారాదత్తం చేయడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. టీడీపీ,జనసేన కుమ్మక్కై బీజేపీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి అభ్యర్థి అయిన కొత్తపల్లి గీతను చిత్తుగా ఓడించాలని, సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పి.భీమరాజు,సీపీఎం నేతలు శంకర్‌రావు,రామదాసు,డంబ్రు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ అనంతబాబు పర్యటన

వీఆర్‌పురం: మండలంలోని పలు పంచాయతీల్లో ఆదివారం ఎమ్మెల్సీ అనంతబాబు పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు శనివారం చెప్పారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీరామగిరి గ్రామంలోని సుందర సీతారామస్వామిని దర్శించుకుంటారని చెప్పారు. అనంతరం చొక్కనపల్లి, సీతంపేట,తోటపల్లి ,ముద్దులగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం రేఖపల్లి,రాజుపేట, వడ్డిగూడెం పంచాయతీల్లో పర్యటిస్తారని చెప్పారు. ముఖ్యనాయకులు ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్,గృహసారథులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.

వాలీబాల్ టోర్నీ విజేత బొడ్డగండి టీమ్



విజేతకు బహుమతి అందజేస్తున్న పోలీసులు

మోతుగూడెం: వై.రామవరం మండలం బొడ్డగండి గ్రామ పంచాయతీ మంగంపాడు గ్రామంలో నిర్వహించిన యువహో వాలీబాల్ టోర్నమెంట్‌లో బొడ్డగండి టీమ్ గెలుపొందింది. బొడ్డగండి గ్రామ పంచాయతీలోని అప్పర్ పార్ట్ గ్రామాలైన బొడ్డగండి, రాకోట, ముట్లపాడు గ్రామాలు కలిపి ఒక టీమ్ గా, లోయర్ పార్ట్ గ్రామమైన మంగంపాడు గ్రామ యువత ఒక టీమ్‌గా యువహో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన బొడ్డగండి టీమ్‌కు రూ. 1000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా డొంకరాయి ఎస్‌ఐ మాట్లాడుతూ గిరి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. వాలీ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న రాకోట, ముట్లపాడు గ్రామాల యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు.

దేవాలయాలకు పూజా సామగ్రి అందజేత



నెల్లిమెట్ల గ్రామంలో దేవాలయానికి పూజా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

రాజవొమ్మంగి : మండలంలోని 105 దేవాలయాలకు నెలకు సరిపడా పూజా సామగ్రి, ప్రసాద కిట్లను అందజేసినట్టు హిందూ ధర్మ ప్రచార కార్యకర్త , గిరిజన అర్చకుడు బిడిజను రామారావు తెలిపారు. శనివారం మండలంలోని నెల్లిమెట్ల గ్రామంలోని ఆలయానికి ఆయన పూజాసామగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో సూరిబాబు, ఈరే రాజుబాబు, ఈక చిన నాగరాజు, పోసిన వెంకన్నబాబు, తెడ్ల రాంబాబు, ఈక శ్రీను, చోడి శివకృష్ణ, కళ్యాణం, గోపీ తదితరులు పాల్గొన్నారు.

నేడు కిలగాడలో మేము సిద్ధం- మా బూత్ సిద్ధం

ముంచంగిపుట్టు: మండలంలోని కిలగాడ పంచాయతీ కేంద్రంలో ఈనెల 7న మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు తెలిపారు. కిలగాడతో పాటు దారెల, బాబుశాల, బూసిపుట్టు, కుమడ పంచాయతీల్లో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. పంచాయతీల పరిధిలో ఉండే నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పద్మారావు కోరారు.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన భాగ్యలక్ష్మి దంపతులు

సాక్షి,పాడేరు: రాజ్యసభ సభ్యులు,వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని పాడే రు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం విశాఖలో మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖ వచ్చిన సుబ్బారెడ్డికి వారు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పాడేరు అసెంబ్లీ పరిశీలకులు పీలా వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నరసింగరావు, పీలా వెంకటలక్ష్మి



జగనన్న ప్రభుత్వంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు



డుంబరిగుడలో ప్రచారం చేస్తున్న మత్స్యలింగం,



దొబురంగినిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం

అరకులోయ రూరల్: జగనన్న ప్రభుత్వంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం తెలిపారు. పెదలబుడు పంచాయతీ డుంబరిగుడలో ఆయన శనివారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించి, జగనన్నను రెండోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తనతో పాటు అరకు పార్లమెంట్ అభ్యర్థి తనూజరాణిని గెలిపించాలని అభ్యర్థించారు. బస్కి , మాడగడ తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, వైస్ ఎంపీపీ రామన్న, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు, పూర్ణ, రామారావు, నాగేష్, జీనబంధు, రాంబాబు, అర్జున్, రఘు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందాం



ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరాజు

జి.మాడుగుల: రాష్ట్రప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరూ కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు కోరారు. మండలంలోని వంజరి పంచాయతీ పద్మాపురం గ్రామంలో శనివారం ఆయన ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ అరకు పార్లమెంట్, పాడేరు నియోజకవర్గాల ఎంపీ, ఎమ్మెల్యేల అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కె.సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మత్స్యరాజు, పండన్న, బంగార్రాజు, నాగేశ్వరరావు, అప్పారావు, బాలబాబు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

200 మందికి నేత్ర వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ గీతాంజలి

కొయ్యూరు : శంకర్ ఫౌండేషన్ సహకారంతో కేబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రపాలెం గిరిజన భవన్‌లో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మందికి నేత్ర పరీక్షలు జరిపారు. ఈ సందర్భంగా కేబీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొక్కుల కన్నబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎంపీపీ బడుగు రమేష్ మాట్లాడుతూ కేబీ ఫౌండేషన్ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని కోరారు. కంటివైద్య నిపుణులు గీతాంజలి, వైద్య ఉద్యోగి చాందిని వైద్య పరీక్షలు నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ మేనేజర్ చంద్రశేఖర్, కేబీ ఫౌండేషన్ కొయ్యూరు, చింతపల్లి, గూడెం, పాడేరు, జి.మాడుగుల కో ఆర్డినేటర్లు అర్జున్‌రెడ్డి, యేసుబాబు, బాబూరావు, కూర్మారావు, కేబీ ఫౌండేషన్ సలహాదారుడు, మన్యం గాయకుడు దుడ్డు సత్యనారాయణ పాల్గొన్నారు.

అడవులకు నిప్పు.. మానవుల మనుగడకు ముప్పు



గిరిజనులకు అడవుల రక్షణపై అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

గూడెంకొత్తవీధి: అడవులకు నిప్పు పెట్టడం వల్ల మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని అటవీశాఖ బీట్ అధికారి మండి భూషణం తెలిపారు. మండలంలోని మారుమూల తోకచిలుక ప్రాంతంలో గిరిజనులకు అడవుల రక్షణపై అవగాహన కల్పించారు. ప్రధానంగా వేసవిలో ఆకు రాల్చే కాలంలో గిరిజనులు నిర్లక్ష్యంగా అడవుల్లో నిప్పు పెట్టరాదన్నారు. దీనివల్ల అడవులు అగ్నికి ఆహుతి అయితే పర్యావరణానికిముప్పు జరుగుతుందని తెలిపారు. అడవుల్లో చెట్లను నరకడం చట్టరీత్యా నేరమని చెప్పారు.

ఎస్‌ఏ-2 పరీక్షలు ప్రారంభం



తనిఖీ చేస్తున్న ఎంఈవో సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి: మండలవ్యాప్తంగా 94 పాఠశాలలు, ఆశ్రమోతన్నత పాఠశాలల్లో ఎస్‌ఏ-2 పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. ఒకటవ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న మొత్తం 4,917 మంది విద్యా ర్థినీవిద్యార్థులు ఈ పరీక్షలు రాసినట్టు ఎంఈవో సూరయ్యరెడ్డి తెలిపారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను ఆయన తనిఖీ చేశారు. ఈ పరీక్షలు ఈనెల 19వ తేదీ వరకు జరుగుతాయని ఆయన చెప్పారు. పరీక్షల అనంతరం విద్యార్థులను పైతరగతులకు ప్రమోట్ చేయనున్నట్టు తెలిపారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన



రేఖపలిలో కళాజాత కార్యక్రమంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్



సూరంపాలెంలో ఉపాధి వేతనదారులకు ఓటు హక్కు విలువను తెలుపుతున్న తహసీల్దార్ సత్యనారాయణ



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్



పిల్లలకు చాక్లెట్లు పంచుతున్న ఎస్‌ఐ లోకేష్ కుమార్

వీఆర్‌పురం: ఓటు హక్కు వినియోగంపై పాడేరుకు చెందిన రాజారామ్-జయరాం కళాబృంద సభ్యులు రేఖపల్లి సెంటర్‌లో శనివారం నిర్వహించిన కళాజాత కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఓటుకు ఉన్న శక్తి ,రాజ్యాంగం ద్వారా సక్రమించిన హక్కులు తదితర విషయాలను వారు బుర్రకథల రూపంలో వివరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పిస్తూ కళాజాత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజీల్ తెలిపారు. కన్నాయిగూడెం గ్రామంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: ఓటు హక్కు వినియోగంపై స్థానిక తహసీల్దార్ డి.వి.సత్యనారాయణ నేతృత్వంలో శనివారం లోదొడ్డి, ఓగిపాలెం, వాతంగి, కొమరాపురం, సూరంపాలెం, కే. మర్రిపాలెం గ్రామాల్లో అవగాహన సదస్సులు జరిగాయి. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లలో చైతన్యం నింపేలా నిర్వహించిన ర్యాలీలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. సూరంపాలెంలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులకు ఓటు హక్కు విలువను వివరించారు.

చింతపల్లిరూరల్: ఓటు హక్కు వినియోగంపై మండలంలోని రాళ్లగడ్డ, కోరుకొండ, బలపం గ్రామాల్లో శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఈ నెల 15 లోగా ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కొయ్యూరు: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మంప ఎస్‌ఐ లోకేష్ కుమార్ కోరారు. శుక్ర, శనివారాల్లో యు.చీడిపాలెం, బూదరాళ్ల పంచాయతీల్లో తీగలమెట్ట, నీలవరం, పాలసముద్రం, మర్రిపాకలు, జెర్రిగొంది, చిన అగ్రహారం, బొడ్డుమామిడి, నల్లబిల్లి, అన్నవరం, కన్నవరం, చిన్నవీధి గ్రామాల్లో గిరిజనులతో సమావేశాలు నిర్వహించి, ఎన్నికల ఆవశ్యకతను వివరించారు. గంజాయి సాగు,రవాణా చేసి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గిరిజనులకు అందిస్తున్న సేవలను వివరించారు. యువకులకు వాలీబాల్ కిట్లు, చిన్న పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.

గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ

రాజవొమ్మంగి : జిల్లాలో మాతాశిశు మరణాలు సంభవించకుండా సమన్వయంతో పనిచేయాలని రాజవొమ్మంగి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సుష్మా అన్నారు. పీహెచ్‌సీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కల్పించారు. డాక్టర్ నాగార్జున, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, ఎస్‌యూవో ప్రసాద్, హెచ్‌వీ రమాబాయి, లక్ష్మయ్య, ఏఎన్‌ఎం. సత్యవతి,రత్నకుమారి,హెల్త్ అసిస్టెంట్ నానిబాబు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9676392974, 9390991099
సాక్షి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్:
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com